విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

వ్యవసాయ కార్మిక సంఘానికి అండ..సీపీఐ జెండా

సీపీఐ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

విశాలాంధ్ర - చింతపల్లి: వ్యవసాయ కార్మిక సంఘానికి అండ.. సీపీఐ పార్టీ జెండా అని ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ ఎర్రబంధ గ్రామంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకుడు సీదరి రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. మన్య ప్రాంతంలో వామపక్ష పార్టీల వల్లే అనేక గ్రామాలు ఏర్పడ్డాయన్నారు. బూర్జువా పార్టీలపై పోరాడి సుమారు 40 వేల ఎకరాల భూమిని సేకరించి ఈ ప్రాంతంలో కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాలకు పంచి పెట్టిన ఘనత సీపీఐదే అన్నారు. అటువంటి సీపీఐలో ఎన్నో అనుబంధ సంస్థలు ఉన్నాయన్నారు.

వాటిలో వ్యవసాయ కార్మిక సంఘం ఒకటన్నారు. అనంతరం మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. వ్యవసాయ కార్మిక సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సీదరి రమణమూర్తి, గెమ్మెల లక్ష్మయ్య లతోపాటు బురిటి సత్యనారాయణ, మతం రామన్న, సెగ్గే రమణమ్మ, గెమ్మెల కుజ్జన్న, గెమ్మెల బాలన్న, అరిగల అప్పలనాయుడు, వంతల నూకరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, కొర్ర గోపాలరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మానవాళి హితంగా జీవ శాస్త్ర పరిశోధనలు

విశాలాంధ్ర - మధురవాడ: వివిధ రకాల రుగ్మతలకు మూలాలను శోధించడంతో పాటు మానవాళి శ్రేయస్సును కోరేవిధంగా జీవ శాస్త్ర పరిశోధనలు చేపట్టాలని ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ రాకేష్ మిశ్ర, ప్రొఫెసర్ ఎల్.ఎస్.శశిధర పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ అధ్యాపకులను, పరిశోధకులను, విద్యార్థులను ఉద్దేశించి గురువారం జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. జీవశాస్త్ర పరిశోధకులు తమ అధ్యయనాలను ఏవిధంగా చేపట్టాలో వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేధవతి, వివిధ విభాగాల సీనియర్ ప్రొఫెసర్లు తదితరు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర - పెదబయలు: మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పన్నెడ బంగారు మెట్ట మెయిన్ రోడ్డు గుంతలను తక్షణమే మరమ్మత్తులు చేయాలని స్థానిక వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం నుండి గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై కలెక్టర్ అధికారులకు సూచించినా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. దీనిపై తక్షణమే చర్యలు చేపట్టకపోతే పై అధికారులు దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

చంద్రగిరి ఎమ్మెల్యేను కలిసిన రఘునాథ్

విశాలాంధ్ర - అరకులోయ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తిరుపతి అన్నమయ్య చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్వగృహంలో పెదలబుడు మాజీ సర్పంచ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో భేటీలో భాగంగా తిరుపతి అన్నమయ్య జిల్లా ప్రెస్ రిపోర్టర్ ను కలిసిన అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ టీం ఇండియా జాతీయ అధ్యక్షులు నారపరెడ్డి సురేంద్ర రాజ్ రెడ్డితో కలవడం సంతోషంగా ఉందని రఘునాథ్ అన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కలవడం నా అదృష్టంగా భావిస్తున్నానని రఘునాథ్ పేర్కొన్నారు. అలాగే తుడా చైర్మన్ మోహిత్ రెడ్డిను కూడా కలవడం జరిగిందన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం

విశాలాంధ్ర - భీమిలి: జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి 3వ వార్డ్‌లో ఉన్న అప్పికొండ వీధి సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ రాంభక్త దేవి, స్పెషలాఫీసర్ డాక్టర్ కల్యాణి, డాక్టర్ అఖిల, అంగన్వాడి సూపర్వైజర్ ప్రమీల, వార్డ్ స్పెషలాఫీసర్ మూర్తి, ఏపీడీ సంతోష్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - జి.మాడుగుల: సొలభం పంచాయతీలోని వరి పంట పొలాలని ఏడీఏ ప్రభాకరరావు, ఏఓ లకే పాత్రుడులు పరిశీలించారు. అధిక దిగుబడులు వచ్చేలా జాగ్రత్తలు పాటించి పంటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐసారం హనుమంత్‌రావు, ఎంపీఈఓ ప్రశాంత్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - అనంతగిరి: అరకులోయ మన్యం అందాలను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు అనంతగిరి ఘాట్ రోడ్డుపై అవగాహన లేకపోవడంతో ఇటీవల పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అనంతగిరి ఎస్ఐ కారక రాము అన్నారు. దీనిపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే చిలకలగెడ్డ మొదలుకొని భీసుపురం వరకు పలు ప్రమాదకరమైన మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వెంకయ్యపాలెం నుంచి చిలకలగెడ్డ మీదుగా బొడ్డవర వరకు రోడ్డు విస్తరణ చేపట్టగా తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేలా పోలీస్ శాఖ దృష్టి సారించి, వేగాన్ని నియంత్రించి, ప్రమాదాలు జరగకుండా చిలకలగెడ్డ, వెంకయ్యపాలెం, అనంతగిరి వద్ద రేడియం స్టికర్లతో కూడిన డ్రమ్ములను పోలీస్ శాఖ ఏర్పాటు చేశారు.

సీపీఐ సీనియర్ కార్యకర్త బలరాం మృతి

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ గంగవరం గ్రామంలో సీపీఐ సీనియర్ కార్యకర్త కవర్ల బలరాం (45) అనారోగ్యంతో మృతి చెందాడు. బలరాం గతంలో దారకొండ పంచాయతీ సర్పంచ్‌గా సిపిఐ తరపున పోటీ చేశారు. ఈ సందర్భంగా భారీ జనసందోహం మధ్య బలరాం అంతిమ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో కార్యకర్తలతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకర విష్ణుమూర్తి, ఆళ్ల గోవిందా, గడుతూరి చిన్నారావు, టిడిపి, కాంగ్రెస్, సిపిఎం నాయకులు పాలొన్నారు. ఇదిలా ఉండగా బలరాం కుటుంబానికి వైయస్సార్ భీమా తక్షణ సాయం కింద పదివేల రూపాయలు బలరాం కుటుంబ సభ్యులకు వైయస్సార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లా బుజ్జి చేతుల మీదుగా అందజేశారు.

చీడికలో వ్యక్తి హత్య

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి మండలం దోసలపాడు అగ్రహారం గ్రామానికి చెందిన కొల్లి సూరిబాబు (49) అనే వ్యక్తి గురువారం హత్యకు గురయ్యాడు. ఈయన గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ గ్రామానికి ఆనుకుని వున్న చీడిక గిరిజన గ్రామం కొండలకు వెళ్లే ప్రాంతంలో సూరిబాబు మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో సీఐ అప్పన్న, ఎస్ఐ శిరీష సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సూరిబాబు తలపై గాయాలు వుండడంతో హత్యకు గురైనట్టుగా పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నారు.

పంచకర్లకు జనసేన నాయకుల అభినందనలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా(రూరల్) జనసేన పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన పంచకర్ల రమేష్ బాబును మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ, నాలుగు మండలాల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. చీడికాడ మండలం బైలపూడి వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి సంతోష్ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గట్టా రామారావు, జీవి. మూర్తి, గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, సత్యనారాయణ, రామకృష్ణ, గుమ్మడి సంతోష్, యాల ప్రసాద్, చుక్కపల్లి కృష్ణ, కామిశెట్టి గణేష్, బంటు నాగరాజు, తాటికొండ రామకృష్ణ, గుమ్మాల నానాజీ, సత్యం నాయుడు పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: గాజువాక నియోజవర్గం 86వ వార్డులో గల భరత్ నగర్-1లో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. గాజువాకక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు, 86వ వార్డు ఇంచార్జ్ దామా సుబ్బారావులు హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ వాడవల్లి రామచంద్ర రాజు, వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు (బాబు), సచివాలయ కన్వీనర్లు శ్రీనివాస్ పట్నాయక్, చిట్టి బాలకృష్ణ, పట్నాల చంద్రిక పాల్గొన్నారు.

నేడు కేడీ పేటలో నిరాహార దీక్ష

విశాలాంధ్ర - గొలుగొండ: కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి స్వాతంత్ర్య సమరయోధులు గాం గంటం, మల్లు దొరల పేర్లు పెట్టాలని కోరుతూ జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో శుక్రవారం ఒక రోజు నిరాహార దీక్ష చేయనున్నట్టు వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వి.సత్యనారాయణరావు తెలిపారు.

పలు పంచాయతీల్లో పొలంబడి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలోని పలు పంచాయతీల్లో గురువారం పొలంబడి నిర్వహించారు. భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ పాల్గొని గంధవరం గ్రామంలోని వరి పొలాలను పరిశీలించి వరిలో ఆకు మడత తెగులును గుర్తించడం జరిగింది. అనంతరం పాండ్రంగి గ్రామంలో వరి పొలాల్లో పొడ తెగులును ,దోమ కాటును గుర్తించారు. పురుగుమందు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ వి.సతీష్, వ్యవసాయ మండలి సభ్యులు, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో బెహరా

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు బుచ్చిరాజుపాలెం సెంటెన్స్ స్కూల్‌లో 471 సచివాలయానికి సంబంధించి జగనన్న సురక్ష శిబిరాన్ని జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. అనంతరం 92వ వార్డు వెంకటాపురంలో శ్రీ దుర్గా దేవి నవరాత్రుల మహోత్సవములలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్నారు. 92వ వార్డు వెంకటాపురంలో 15 లక్షల నిధులతో రోడ్డు కాలువ నిర్మాణానికి డీఈకి ప్రతిపాదన చేశారు.

అమెరికా దన్నుతో ఇజ్రాయిల్ మారణకాండ

మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

విశాలాంధ్ర - విశాఖ: యుద్ధ నియమాలు ఉల్లంఘించి అమెరికా దన్నుతో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండలో అసువులు బాసిన పాలస్తీనియన్లకు పౌర, ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గురజాడ విగ్రహం వద్ద పలువురు నేతలు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. సామ్రాజ్యవాద ప్రేరేపిత యుద్ధాలు వద్దు, ప్రపంచ శాంతి కావాలి, పాలస్తీనా జాతి విమోచన పోరాటాలు వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు. యూఎన్ఓ తీర్మానాన్ని కాదని నేడు పాలస్తీనాపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. అమెరికా దన్నుతో పాలస్తీనాపై అనాదిగా ఇజ్రాయిల్ దమనకాండను కొనసాగిస్తున్నదని విమర్శించారు. లక్షలాది మందిని హతమార్చిందని, పిల్లలు, వృద్ధులు, మహిళలు.. అనేక మంది నేటికీ జైళ్లలో మగ్గుతున్నారని నేతలు ఆరోపించారు. తాగునీరు, మందులు, నిత్యావసర వస్తువులు పాలస్తీనాకు సరఫరా కానీయకుండా అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర, ప్రజా సంఘాల నేతలు జేవీ సత్యనారాయణ మూర్తి, ఎం.పైడిరాజు, ఎ.విమల, టి.శ్రీరామమూర్తి, విఎస్ కృష్ణ, లక్ష్మీ, వేమన శ్రీనివాస్, పి.చంద్రశేఖర్, బేగం, దేవుడమ్మ, రాధ, సీతా మహాలక్ష్మీ, వెంకట లక్ష్మీ, నిర్మల, రెహమాన్, రాంబాబు, పుష్ప, నాగభూషణం, చలం, రవి, రాంప్రభు, విజ్ఞానంద్, అనురాధ, కాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విద్యుత్ చార్జీల పెంపుపై మరో ఉద్యమాన్ని చేపడతామని సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం సీపీఐ కార్యకర్తలు గంగవరం గ్రామంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లేటి పోలయ్య, వి.దుర్గారావు, కె.పోతన్న, సోమేష్, మాధవ రావు, వై.నందన్నా, మహిళా సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాపురం: పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని శ్రీహరిపురం సబ్ స్టేషన్ వద్ద సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యాంజనేయ, గుడాల రాంబాబు మాట్లాడుతూ అదనంగా పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూనెల సూరిబాబు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గండి అప్పారావు, కాకరలోవ శాఖ కార్యదర్శి ఎన్వి త్రినాథ్, ఈ.గోపాలరావు, కనకరాజు, గండి రవణమ్మ, శ్రీలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాల్గో విడత జగనన్న చేదోడు అందజేత

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో 13 వేల 259 మంది లబ్ధిదారులకు రూ.13 కోట్ల 25 లక్షల 90 వేలు జగనన్న చేదోడు కింద అందజేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కుల వృత్తులు చేసుకునే రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్లకు జగనన్న చేదోడు పథకంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, జిల్లా జీఎస్‌డబ్ల్యుఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, బీసీ కార్పొరేషన్ ఏఈఓ వి.రమణమ్మ, ఏబీసీడబ్ల్యుఓ సురేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు: ఒకరు మృతి

మరొకరి మృతదేహం కోసం గాలింపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: దసరా సెలవులు కావడంతో ఇద్దరు విద్యార్థుల గల్లంతుతో తీవ్ర విషాదం నెలకొంది. సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆర్కే బీచ్‌లో గురువారం గల్లంతయ్యారు. వీరిలో ఒకరు కొన ఊపిరితో ఒడ్డుకు చేరుకోగా, ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో విద్యార్థి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నగరంలోని ఎన్నారై జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు బీచ్‌లో దిగి స్నానం చేస్తుండగా, కెరటాలు ఉధృతంగా రావడంతో కంచరపాలెం ప్రాంతానికి చెందిన దాడి హర్షవర్ధన్ (17), ఎండాడకు చెందిన గొల్లపల్లి రాహుల్ (17) లోపలకు కొట్టుకుపోయారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. వీరితో పాటు స్నానానికి దిగిన కల్లూరి రాజేష్, పప్పుల హరీష్, శశికిరణ్, నిమ్మకాయల చైతన్య, సోము సంజయ్ ప్రాణాలతో బయటపడ్డారు. సముద్రంలో కొట్టుకుపోయిన ఇద్దరిలో హర్షవర్ధన్ కొన ఊపిరితో ఒడ్డుకు చేరగా, ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. మరో విద్యార్థి రాహుల్ జాడ కోసం గజ ఈతగాళ్లతో గాలింపునకు కోస్ట్‌గార్డ్‌లు, పోలీసులు చర్యలు తీసుకున్నారు. సంఘటన జరిగిన వెంటనే విషయం తెలుసుకున్న హర్షవర్ధన్, రాహుల్ కుటుం బీకులు సాగర తీరం వద్దకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. సీఐ కోరాడ రామారావు నేతృత్వంలో మూడో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యధేచ్ఛగా తరగతుల నిర్వహణ

విశాలాంధ్ర - ఆనందపురం: ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలకు గురువారం నుండి దసరా సెలవులు ఇవ్వగా నగర శివారులో ఉన్న కొన్ని ప్రైవేటు కళాశాలలు మాత్రం నిబంధనలను తుంగలో తొక్కి, విద్యార్థులను కళాశాలలకు రప్పించి ప్రత్యేక తరగతుల పేరిట తరగతులను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సెలవుల్లో ఏ ఒక్క ప్రైవేట్ కళాశాలలో కూడా తరగతులు నిర్వహించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలను సైతం లెక్క చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చదువులు ఒత్తిడితో అనేక మానసిక రుగ్మతలకు గురవుతున్న విద్యార్థులకు ఇలాంటి సెలవులు కొంత ఉపశమనం కలిగిస్తాయని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయినా ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వ అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా తరగతులను నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మండలంలోని పెంటకోట గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రక్త పరీక్షలు చేయించుకున్న ఆయనకు హెచ్‌బి శాతం 17.7గా ఉండడంతో నాయకులంతా ఆశ్చర్య పోయారు. అనంతరం బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పెట్టారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 108, 104లను ప్రవేశ పెట్టాలన్నారు. ఆరోగ్య శ్రీ ప్రవేశ పెట్టి పేదలందరికి కార్పొరేట్ వైద్యం అందేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆయన ఆశయ సాధనలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. సుమారు 600 మందికి పైగా ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జడ్పీ టీసీ లంకా సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, కొంతం నరేష్, గెడ్డమూరి శ్రీనివాసరావు, పన్నీరు బాబ్జి, వంగలపూడి రామారావు, దేవవరపు రాజేష్ ఖన్నా, కోడా కోటేశ్వరరావు, దేవవరపు వెంకటేశ్వరరావు, పల్లెల వెంకట్, చేపల తాతాజీ, యజ్జల సత్యనారాయణ, పల్యాల లచ్చబాబు, చిక్కాల సూర్యనారాయణ, సలికే అచ్చియ్య, వేమగిరి లక్ష్మణరావు, జొన్నకూటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల పనితీరు అధ్వాన్నం

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలంలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు అధ్వాన్నంగా ఉందని, అంగన్వాడీ కార్యకర్తలు ఎవరూ సరిగ్గా విధులు నిర్వహించడం లేదని మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం స్థానిక ఎంపీడీవో సమావేశం మందిరంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. మండలంలో ఉన్న 75 అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని, అక్కడ పనిచేస్తున్న ఆయాలచే కేంద్రాలు నడిపిస్తున్నారని అన్నారు. బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం సరుకులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రొంగలి సూర్యనారాయణ ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు అంగన్వాడి కేంద్రాలను సందర్శించినప్పుడు చిన్నారులు తక్కువగా ఉంటున్నారని, హాజరు పట్టీలో ఎక్కువగా చూపించి వారికి కేటాయించిన సరుకులు స్వాహా చేస్తున్నారని అన్నారు. సీడీపీఓ మంగతాయారు మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ కార్యకర్తలపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. మల్లం పాలెం, పాచిల వాని పాలెం, గరుగుబిల్లి, లంక వాని పాలెం గ్రామాల్లో తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతుందని చౌడువాడ లంకవాని పాలెం సర్పంచులు దాడి ఎరుకనాయుడు, వేచలపు దొరబాబులు విద్యుత్ అధికారులను నిలదీశారు. ఆయా గ్రామాల్లో లైన్‌మెన్‌లను నియమించాలని కోరారు. చౌడువాడ హైస్కూల్‌కు ఆవరణలో ఉన్న ప్రభుత్వ బ్రాందీ షాపును మార్చాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ఈర్లే అనురాధ, ఎంపీడీవో శచిదేవి, తహశీల్దార్ రమేష్ బాబు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పరవాడ: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు పిలుపునిచ్చారు. ముత్యాలమ్మపాలెంలో గురువారం సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. పీహెచ్‌డీ డాక్టర్ కనక అప్పారావు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎగ్జిక్యూటివ్ పార్వతి, హెల్త్ సూపర్ వైజర్లు వి.సత్యనారాయణ, ధనలక్ష్మి ఏఎన్ఎం దుర్గ, ఎంఎల్ హెచ్‌పి వెంకటరత్నం, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE
IV ADDL. SENIOR CIVIL JUDGE
AT: VISAKHAPATNAM
O.S. 1304/2005

Between:
Smt. Durgempudi Indira Devi ...Plaintiff
And
Dr. Prayaga Bala Subrahmanyam Sarma & 2 others ...Defendants

SUMMONS

To,
D-1: Dr. Prayaga Bala Subrahmanyam Sarma, S/o. late Rama Sanyasi Rao, Hindu, aged about 68 years, R/at D.No. 39-8-83, Bangarraju Layout, Muralinagar, Visakhapatnam.
D-2: Smt. Prayaga Satyavathi, W/o. P. Bala Subrahmanyam Sarma, Hindu, aged about 62 years, Rest-do-
D-3: Sri Alla Srinivasa Rao, S/o. Late Appalanaidu, Hindu, aged about 49 years, R/at Gavara Jaggayyapalem, Pendurthi Mandal, Visakhapatnam Dist.

Please take notice that the above named plaintiff has instituted the above suit against all of you for specific performance of agreement of sale dated 27-03-2001. The said suit stands posted to **09-11-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **09-11-2023** at **10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
D.N. MURTHY
N. SATYANARAYANA
Advocates
Visakhapatnam. **Cell: 9848196236**

మహారాజశ్రీ యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.55/2016.

వాదులు: శ్రీ శ్రీమతి కురుమళ్ళ వెంకట సత్యవతి వగైరాలు..
ప్రతివాదులు: కురుమళ్ళ వెంకట నాగేంద్ర వగైరాలు.

నోటీసు

టు
డి.12 : తుటుపల్లి అప్పారావు, తండ్రి సీతా రామయ్య, సాయి యశోద అపార్టుమెంటు, ఇంటి నెం. 39-20-40/6, ఫ్లాట్ నెం.7, మాధవధార, విశాఖపట్టణం,

పై నెంబరు దావాలో అనగా O.S.No. 55/2016రులో వాదులు దావా ఆస్తిని పంపకము కోరుతూ మహారాజశ్రీ యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసి యున్నారు. సదరు పై నెంబరు దావాలో మిమ్ములను 12వ ప్రతివాదిగా చూపించి మీకు దావా సమనులు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిస్టర్లు పోస్టు ద్వారా పంపినను బుద్ధి పూర్వకముగా తీసుకోకుండా తప్పించుకొనుచున్నందున శ్రీ కోర్టు వారు యిచ్చిన ఆర్డరు ప్రకారము మీరు తే.07.11.2023దీ ఉదయం 10.30 గంటలకు పై నెంబరు దావాలో అనగా O.S. No.55/2016రులో ఈ నోటీసులో పేర్కొనబడిన కోర్టులో మీరు గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల వాదనలు మరియు ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేని యెడల కోర్టు వారు పై నెంబరు దావాను మీ పరోక్షమందు విచారించి తీర్మానించడ మగునని ఈ నోటీసు మూలకముగా తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
యలమంచిలి
తే. 19.10.2023

జె.వి.యస్.అప్పారావు (వంశీ),
వాదుల తరపు న్యాయవాది
యలమంచిలి.సెల్: 9490236758

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

విశాలాంధ్ర - భీమిలి: సీపీఎస్, జీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ విశాఖ జిల్లా సహాధ్యక్షురాలు రొంగలి ఉమాదేవి అన్నారు. విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద యుటిఎఫ్ విశాఖ జిల్లా సహాధ్యక్షురాలు రొంగలి ఉమాదేవి అధ్యక్షతన రాష్ట్ర యుటిఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర నాయకత్వం చేపట్టిన నిరవధిక నిరాహారదీక్షలు కొనసాగింపుగా విశాఖ జిల్లాలో దీక్షలో కూచున్న ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ నాయకులైన గొంది చిన్నబ్బాయి, టి.ఆర్.అంబేద్కర్,తాడాన అప్పారావు, చుక్క సత్యం, ఉప్పాడ రాము, ఎస్.నూకరాజు, రిజ్వాన్, గేదెల శాంతిదేవిలకు సీనియర్ నాయకులు సామారాజులు,ఎస్.ఎస్. నాగామణి,ఎన్.ప్రభాకర్,ఉషారాణి లు పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

వహీదా రెహ్మాన్‌కు అభినందనలు

విశాలాంధ్ర - గోపాలపట్నం: దక్షిణాది నుండి హిందీ చిత్ర రంగానికి వెళ్లి "అందం కంటే అభినయాన్ని నమ్ముకుని గ్లామర్ కంటే నటనకే పెద్దపీట వేసి, ఆ తరం ప్రేక్షకులలో గుర్తింపు తెచ్చుకొని తారా పదాన్ని అందుకున్న తొలితరం తార... వైవిధ్య భరితమైన ఎన్నో పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన అభినయ వెండితెర వెలుగు వహీదా రెహమాన్ అని కళా సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. గ్రేటర్ విశాఖ, గోపాలపట్నంలో కళాసేవ పీఠం సారధ్యంలో ప్రముఖ నటి వహీదా రెహమాన్ కు దాదాసాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంపల అప్పారావు, కోశాధికారి భాస్కర్ పాణిగ్రహి, ఎల్లపు రమణ, ఏ.నారాయణరావు, ధన్పాల్ గజేంద్ర, గోరపల్లి బంగా ర్రాజు, రామచంద్రరావు, బందారు శ్రీనివాస్, మిద్దె అప్పారావు, తాండ్రంగి రామారావు పాల్గొన్నారు.

లేఖ రచన పోటీలు

విశాలాంధ్ర - రాంబిల్లి: తపాలా శాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లేఖ రచనా పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు యలమంచిలి తపాలా శాఖ సబ్ డివిజనల్ ఐ.పి.ఓ జి.జగదీశ్వరావు గురువారం నాడు రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తపాలా శాఖ చేపట్టిన 'ధాయి ఆఖర్' కార్యక్రమంలో భాగంగా'డిజిటల్ ఇండియా ఫర్ న్యూ ఇండియా' అనే అంశంపై లేఖ రచనా పోటీలు ఉంటాయన్నారు. ఇన్ల్యాండ్ లెటర్/పోస్టార్డు/ఏ4 పేజీల్లో వ్యాసం రాయాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారు అక్టోబర్ 31లోగా తెలుగు, ఆంగ్లం, హిందీ బాషల్లోరాసిన వ్యాసాలను విజయవాడ సర్కిల్ కార్యాలయానికి పంపితే, అక్కడి నుంచి న్యూఢిల్లీకి పంపుతారన్నారు. ఆసక్తి ఉన్న వారు పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

పశు వైద్యశాల తనిఖీ

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల ఏరియా పశు వైద్యశాలను పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్.నరసింహులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు తనిఖీ చేశారు. మాడుగుల, చీడికాడ మండలాలలో పశు వైద్యశాలలు, రైతు భరోసా కేంద్రాల యొక్క పనితీరును మాడుగుల సహాయ సంచాలకులు డా.చిట్టినాయుడును అడిగి తెలుసుకున్నారు. కాకిజొన్న విత్తనాలు ధర 5 కేజీల 460 సబ్సిడి పోను 345 రూ.115 రైతు చెల్లించాలన్నారు. అలసంద విత్తనాలు ధర 3 కేజీలు 295.5 కాగా సబ్సిడీ 222 పోను రైతు చెల్లించవలసిన వాటా 74 అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా. చిట్టినాయుడు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ దేముడు, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి పాల్గొన్నారు.

వరిపంట తెగుళ్ల సమస్యపై అవగాహన

విశాలాంధ్ర- యలమంచిలి రూరల్: యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులకు వరి పంట తెగుళ్లను గుర్తించడం, నివారణా చర్యలపై యలమంచిలి మండల వ్యవసాయాధికారులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు రవి ప్రకాష్, వ్యవసాయాధికారి మోహన్ రావులు మాట్లాడుతూ ఆకుముడత,సుడిదోమ, పోడతెగులు,ఆకు ఎండు తెగుల సమస్యలు, వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మోహన్ రావు, రూప పాల్గొన్నారు.

చేతి పంపులు ఏర్పాటు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం మండలంలోని రామవరం పంచాయితీ, ములకన పల్లి పంచాయతీ గ్రామాల ప్రజలు త్రాగు నీళ్లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల బాధలను గుర్తించి జడ్పిటిసి నిధుల నుండి 4 చేతి పంపులు మంజూరు చేయించి ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టారు. జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ కారం బుచ్చమ్మ , ఎంపీపీ కారం లక్ష్మి చేతులు మీదుగా నూతన చేతి పంపులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్‌రావు, వ్యవసాయ అధికారి, సీపీఎం మండల కార్యదర్శి చిన్నబాబు, గొర్రె వెంకటేశ్వర్లు, ఆకోజు రంగాచారి, బోదే బోయిన సురేష్ బాబు, ఆదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: 132 కేవీ లైన్‌లో మరమ్మత్తుల నిమిత్తం యలమంచిలి, ఎస్.రాయవరం మండల్లాలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ ను శుక్రవారం ఉదయం 8గం. ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో గల పులపర్తి, పద్మరాజుపేట, బయ్యవరం, పురుషోత్తపురం, పోతిరెడ్డిపాలెం, రుక్మిణిపురం, రామభద్రపురం, రేగుపాలెం, వెంకునాయుడుపాలెం గ్రామాలకుసరఫరా వుండదన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - పెదబయలు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీకరి గ్రామ సచివాలయ పరిధిలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 523 మంది ఓపి రిజిస్టర్ అయ్యింది. ఈ కార్యక్రమానికి అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుండి వచ్చిన ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్స్, జిల్లా ఆస్పత్రి సూపరెంట్ కృష్ణారావు , స్థానిక వైద్యాధికారులు సిహెచ్ సింధూరం పడాల్, గోమంగి వైద్యాధికారి కిరణ్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి, పిఓపిఆర్డి నర్సింగరావు, ఆర్ఐ సింహాచలం, సీకరి సర్పంచ్ గుల్లెలి కృష్ణారావు, ఎంపీటీసీ వంతల ఆనందరావు, మండల పరిషత్ అధ్యక్షులు బొండా వరహాలమ్మ, జడ్పిటిసి కూడా బొంజు బాబు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాంతరి సురేష్ కుమార్, వైకాపా నాయకులు జర్సింగి సూర్యనారాయణ, చల్లంగి ఉమామహేశ్వరరావు, గంపరాయి సూరయ్య, కొంట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నక్కపల్లి సచివాలయం(2) పరిధిలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఎంపీటీసీ వీసం దేవి, ఉప సర్పంచ్ వీసం రాజు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో ఎండిఓ శ్రీనివాసరావు, తాసిల్దార్ అంబేద్కర్, ఏవో దెందుకూరు సీతారామరాజు సారధ్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గోడిచర్ల పిహెచ్ సి వైద్యాధికారి మురళీ కృష్ణారెడ్డి సమక్షంలో ప్రారంభించారు. అనంతరం డాక్టర్ మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సుకన్య తో పాటు పలువురు వైద్యులు సిబ్బంది శిబిరంలో హాజరైన వందలాది మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు ,ఎంఈఓ నరేష్, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు అల్లాడ కొండబాబు కోల్నాటి నానాజీ ,దుర్గాప్రసాద్, మాజీ వార్డు సభ్యులు దేవరపు వెంకట సత్తయ్య ,ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను ఉన్నారు.

దేవరాపల్లి: దేవరాపల్లి మండలం కలిగొట్ల గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలను, అందిస్తున్న మందుల వివరాలు, వైద్య పరీక్ష కేంద్రాలను, రోగి తాలుఖు వివరాల నమోదు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో కలిగొట్ల సచివాలయం సిబ్బంది గ్రామ సర్పంచ్ గొర్రుపోటు సుధారాణి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, కో ఆపరేటివ్ ప్రెసిడెంట్ చింతు రామారావు, ఎంపీటీసీ ఆర్.లక్ష్మి, అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

యలమంచిలి రూరల్: మున్సిపాలిటీ పరిధిలో గల తెరువుపల్లి గ్రామంలో గురువారం నాడు జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా నియోజకవర్గ శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ యువి సుకుమార్ వర్మ,మున్సిపల్ కమిషనర్ కె. కొండలరావు,ఎంపీపీ బోదెపు గోవింద్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర,కౌన్సిలర్ తుంపాల శ్రీనివాస్,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కారడవిలో ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర - సీలేరు: అర్ధరాత్రి కారడవిలో ఆర్టీసి బస్సు ఆగిపోయింది. భద్రాచలం నుండి సీలేరు మీదుగా విశాఖపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సు బుధవారం అర్ధరాత్రి 12.45 గంటల సమయంలో జీకేవీధి మండలం దారకొండ దారాలమ్మ గుడి దాటి రెండు కిలో మీటర్ల వచ్చిన తర్వాత డీజిల్ అయిపోవడంతో ఆగిపోయింది. దీంతో ప్రయాణికులు చిన్న పిల్లలతో అర్ధరాత్రి అడవిలో బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సి వచ్చింది.

సింహాద్రప్పన్న దేవస్థానం ఎలక్ట్రికల్ బస్ సిద్ధం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మినృసింహ స్వామీ వారి దేవస్థానంకు ఎలక్ట్రికల్ బస్ సిద్ధమయ్యింది. ఈ బస్సును కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాస మూర్తి, ఈఈ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మేఘా ఇంజినీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) గ్రూప్ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ (ఓజిఎల్) పది ఎలక్ట్రిక్ బస్సులను శ్రీవరాహ లక్ష్మినృసింహ స్వామివారి దేవస్థానంకు అందజేయనుందన్నారు. సామాన్యులకు నాణ్యమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో భక్తుల కోసం ఈ బస్సులను తిరుమల కొండపైన నడపనున్నారు. తొమ్మిది మీటర్ల పొడవు ఉండే ఈ ఎయిర్ కండీషన్డ్ బస్సులో డ్రైవర్‌తో కలిపి 36 సీట్లు ఉంటాయి. ఎలక్ట్రానిక్‌గా కంట్రోల్ చేసే ఎయిర్ సస్పెన్షన్ సౌకర్యం ఉంటుంది. సీసీటీవీ కెమెరాలు, ఎమర్జెన్సీ బటన్, ప్రతీ సీటుకు యూఎస్‌బీ సాకెట్ ఉంటుంది. లీథియం ఐయాన్ బ్యాటరీలు ఉన్న ఈ బస్సులు ఒక్కసారి చార్జి చేస్తే ట్రాఫిక్, ప్యాసింజర్ లోడ్‌లను బట్టి 180 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తాయి. హైపవర్ ఏసీ, డీసీ చార్జింగ్ సిస్టమ్ వల్ల బ్యాటరీ కేవలం మూడు గంటల్లోనే చార్జ్ అవుతుంది. దీని విలువ కోటి 65 లక్షలు వుంటుందని ఈఓ తెలిపారు.

ఆర్‌ఎంపీలకు ప్రాథమిక చికిత్సకు అనుమతివ్వాలి

విశాలాంధ్ర - ఎటపాక: గిరిజన ప్రాంతంలోని ఆర్‌ఎంపిలకు ప్రాథమిక చికిత్సకు అనుమతివ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ముంపు మండలాల్లో ఆర్‌ఎంపీలను ప్రథమ చికిత్సలు చేయనీయకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. విష జ్వరాలు ప్రబలుతున్న ఈ సమయంలో వారిని కట్టడి చేయటం వలన గ్రామాల్లో పేదలకు ప్రాథమిక వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎవరైనా ఆర్‌ఎంపీలు తప్పులు చేస్తే వారిని శిక్షించాలి కానీ అందరినీ ఈ విధంగా కట్టడి చేయ టం సరైనది కాదన్నారు. అత్యవసర నిమిత్తం పేద ప్రజలకు ఆర్‌ఎంపీలు ఎంతో అవసరం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌ఎంపీలు అత్యవసర సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆర్‌ఎంపీలు నిరోధించే ఏ చర్యనైనా సిపిఐ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఆర్‌ఎంపీలకు ప్రథమ చికిత్స చేయడానికి అనుమతులు ఇవ్వాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

బదిలీ అయిన ఉద్యోగిని నిలుపుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: బదిలీ అయిన ఉద్యోగిని నిలుపుదల చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కొమ్ము కాస్తున్నారని భీమ్ సేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నెలపర్తి అర్జున్ ఆరోపించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాయకరావుపేట పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రతాప్ కుమార్ సాహుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంచాయతీలో అవినీతికి పాల్పడ్డ సాహును బదిలీ చేయాలని ఎమ్మెల్యే చుట్టూ 7నెలలు తిరిగినట్లు తెలిపారు. చివరకు వి.మాడుగుల మండలం, కెజె పురంకు డిప్యూటేషన్‌పై జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అయితే ఆర్డరు అందుకున్న సాహు డిప్యూటేషన్‌పై కెజెపురం వెళ్లకుండా పాయకరావుపేటలోనే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాహు పాయకరావుపేటలోనే విధులు నిర్వహించ దానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు. ఈవిషయమై ఎమ్మెల్యే వద్దకు వెళ్తే తనను అవమానించారని తెలిపారు. ఒక దళిత ఎమ్మెల్యే అయి ఉండి సాటి దళితులను కించపరిచే విధంగా ప్రవర్తించారని తెలిపారు. ఎమ్మెల్యే దళిత పక్షపాతి కాదని, దళిత వ్యతిరేకి అని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో దళితుల పక్షపాతిగా ఉన్నవారికే ఓటు వేస్తామని తెలిపారు. సాహును నిలుపుదల చేస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని, సాహును వెంటనే బదిలీ చేయాలని నెలపర్తి అర్జున్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో దళిత నాయకులు పల్లా విలియంకేరి, వేమగిరి లక్ష్మణరావు, జొన్నకూటి సూరిబాబు, గారా చంటి, సలికే అచ్చియ్య, తుమ్మలపల్లి కుమార్, వాకపల్లి పీటర్, ఏనుగువల్లి అప్పారావు, అల్లు దాసు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తోడ్పడాలి

విశాలాంధ్ర - రాంబిల్లి: మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గొట్టిముక్కల శిరీషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నాదని గ్రామ ప్రజా ప్రతినిధులంతా సమన్వయంగా పనిచేస్తే నియోజకవర్గ పరిధిలోని ఉన్న అన్ని మండలాల కన్నా రాంబిల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించ వచ్చన్నారు. జెడ్పిటిసి దూళి నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యంగా విద్య,వైద్య వ్యవస్థలకి ప్రాధాన్యత ఇచ్చి అనేక విధాలుగా ప్రణాళికలను రూపొందిస్తున్నారని మండలంలో ప్రతీ విభాగానికి సంభందించిన అధికారులు బాధ్యతతో పని చేస్తూ మండలానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు.

అనంతరం పలు సమస్యలపై గ్రామ సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె. ఎస్.కొం దలరావు, జెడ్పిటిసి నాగరాజు, వైస్ ఎంపిపి కసిరెడ్డి నర్సింహరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ మండల కన్వీనర్ జి.శ్రీనుబాబు, వివిధ విభాగాల మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎరువులు లేక రైతన్న విలవిల

విశాలాంధ్ర - ఆనందపురం: రైతులకు సాయం చేయాల్సిన ప్రభుత్వమే రైతులను తరచూ ఇబ్బందులకు గురిచేస్తుంది. రైతులకు కావలసిన ఈ సీజన్లో కనీసం ఎరువులు, పురుగుల మందులను కూడా అందించలేక పోతుంది. పేరుకే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం తప్ప ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు. అసలే ఇది వరి సీజన్ యూరియా మందులు మొదలగు ఎరువులను రైతులకు ప్రభుత్వం అందించాలి. కానీ ఇక్కడ అలా కాదు కొనుక్కుందాం అనుకున్నా రైతులకు ఎరువులు దొరకడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్నట్లు అయిపోయింది. పేరుకే రైతు భరోసా కేంద్రాలు అందులో నిత్యం ఎరువుల కొరత పుష్కలంగా కనిపిస్తుందని రైతులు లబోదిబోమంటున్నారు. ఎరువులు మందులు లేక పంటలు నాశనం అవుతున్నాయి. పెట్టుబడి పెట్టిన తర్వాత రైతు సకాలంలో పంటకు ఎరువులు వేయకపోతే పంట మొత్తం నాశనం అవుతుంది. అసలు ఈ సీజన్లో వర్షాలు పడాలి. బహిరంగ మార్కెట్లో ఎరువులు అయితే అధిక రేట్లకు దొరుకుతున్నాయి. రైతులకు సబ్సిడీ రూపంలో అందించాల్సిన ప్రభుత్వం మొండి చూపిస్తుందని వాదనైతే బలంగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కేంద్రాల ద్వారా గాని రైతులకు కావలసిన ఎరువులు మందులను రాయితీ రూపంలో సకాలంలో పంపిణీ చేసి రైతన్నలను ఆదుకోవాల్సిందిగా రైతుల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో కేవీ-1 విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పెందుర్తి: న్యూఢిల్లీలో జరిగిన కే. వి. ఎస్. జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో నగరంలోని శ్రీవిజయనగర్, 104 ఏరియాలో గల కేంద్రీయ విద్యాలయ-1 విద్యార్థులు పాల్గొని స్వర్ణ, కాంస్య పతకాలు సాధించి విద్యాలయ కీర్తి పతాకాన్ని జాతీయ స్థాయిలో ఎగుర వేసారని ప్రిన్సిపాల్ గాదె కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎమ్. ఉదయభాను మూర్తిలు ఒక ప్రకటనలో తెలియజేసారు. దేశంలోని 18 కే.వి.ఎస్ ప్రాంతీయ విభాగాల నుండి అనేక మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో కే.వి.ఎస్ హైదరాబాదు రీజియన్ నుండి ప్రాతినిధ్యం వహించిన కే.వి. విద్యార్థులు అండర్-14 బాలురు విభాగంలో స్వర్ణ పతకం, ట్రోఫీని అండర్-14 బాలికల విభాగంలో కాంస్య పతకం, సాధించారని తెలిపారు. విజేతలను కేంద్రీయ విద్యాలయ సంగరన్ కమీషనర్ నిధిపాండే పతకాలు, ట్రోఫీలు, ప్రమాణ పత్రాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. యిందులో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన అండర్-14 బాలురు దేవరాజ్, లోచన్ మాణిక్య, రేవంత్, ఇనోష్ వీర్, స్వయమ్ కుమార్ సాహు, అండర్-14, బాలికల విభాగంలో కుమారి గీతిక, జాహ్నవిలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ఆఫ్ ఇండియాకి ఎంపికైనట్లు తెలిపారు. అపూర్వమైన ఈ విజయం వెనుక ఉండి అహర్నిశలు శ్రమించి ఉత్తమ శిక్షణను అందించిన ఉపాధ్యాయులు ఉదయభాను వూర్తి, మధు సూదన్ రెడ్డి, సంజాకు వరిలను, శిక్షణకు సహకరించిన శ్రీ డి. వెంకటేష్, శివరామకృష్ణ, సతీష్, స్వరూప్‌లను ప్రిన్సిపాల్ జె.కిషోర్ అభినందించారు.

పథకాల చేరవేతలో వలంటీర్ల పాత్ర అమోఘం

విశాలాంధ్ర - చీడికాడ: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వెళ్లేందుకు వాలంటీర్లు ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని జైతవరం గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెన్షన్ వంటివి ఏమి కావాలన్నా లంచాలు తీసుకునేవారని జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వాలంటీర్లు తెల్లవారుజామున పోటా పోటీగా నేరుగా లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు 98 శాతం నెరవేర్చారన్నారు. బాబు చేసిన మోసానికి ఓట్లు వేస్తారా జగన్ చేసిన అభివృద్ధికి ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు వచ్చే 2024 ఎన్నికలలో వైకాపా విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ పరిశీలికులు ఉరుకుటి అప్పారావు, కె కోటపాడు జడ్పిటిసి అనురాధ, మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు, ఎంపీపీ కూరచా జయమ్మ, జడ్పీటీసీ లాలం శారదా వరలక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్ ఈర్ల చైతన్య, యర్ర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రద్దీ ప్రాంతాల్లో బస్సులు వేస్తాం

విశాలాంధ్ర - కే.కోటపాడు: ఆర్టీసీకి ఆదాయం వచ్చే రూట్లలో తప్పనిసరిగా బస్సులు వేయడం జరుగుతుందని మద్దిలపాలెం డిపో ఏడీసీ శ్రీరామ్మూర్తి తెలిపారు. గురువారం మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే దేవరాపల్లి నుండి ఆనందపురం, హనుమంతవాక మీదుగా ఆర్కే బీచ్ కు 68-డి పేరుతో ఆరు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేవరపల్లి నుండి కే కోటపాడు మీదుగా విశాఖకు మరిన్ని బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరారని తెలిపారు. అలాగే 333/300సి పేరుతో విశాఖ నుండి కే కోటపాడు ఏ భీమవరం గవరవరం మీదుగా చోడవరం ఒక ట్రిప్పు వేయడం జరుగుతుందన్నారు. లంక వాణి పా లెం పిహెచ్‌సీ వైద్య సిబ్బంది , రోగులు ఎక్కువగా బస్సుల్లో ప్రయాణిస్తుంటారని, పీహెచ్సీ వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని సభ్యులు ఎప్పటినుండో కోరుతున్నారని అన్నారు.

వైసీపీ సమన్వయ కమిటీ సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి: అక్టోబర్ 30న పాడేరులో వైకా పా సామాజిక బస్సుయాత్ర నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం చింతపల్లిలో నిర్వహించనున్న బస్సు యాత్ర సమన్వయ కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆ పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమానికి ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు మత్స్యరాస వెంకటలక్ష్మి, ట్రైకార్ డైరెక్టర్లు, ఎస్టీ సెల్‌లో వివిధ విభాగాల్లో ఉన్న నేతలు తదితరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

జనసేనతోనే మన్య ప్రాంతం అభివృద్ధి

విశాలాంధ్ర - చింతపల్లి: జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే మన్య ప్రాంతంలో మంచి మార్పు వస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అన్నారు. స్థానిక గిరిజన ఉద్యోగ భవన్లో గురువారం ఆ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక మండల నాయకులు సెట్టి,స్వామి, కొర్ర బాలరాజు,వంతల వినోద్, గోపినాయక హరిబాబు, మఠం శ్రీను, సాయి, నరేంద్ర, జీకే వీధి మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, అరడ కోటేశ్వరావు, వనపల ఈశ్వర్, కొయ్యం సిద్దు, పొత్తూరు విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వరిలో తెగుళ్లపై జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయశాఖ అధికారిణి ఏ కృష్ణవేణి ఆధ్వర్యంలో కృషివిజ్ఞాన కేంద్రం కొండెంపూడి శాస్త్రవేత్తల బృందం పర్యటించి రైతులకు పలు సూచనలను ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో పొటాష్ వేయడం వలన దిగుబడి పెరుగుతుందన్నారు. ఎరువులు వేసేటప్పుడు పలుచగా నీరు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. వరి పంటకు సోకిన తెగుళ్ళ వాటికి మందులు వాడడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యన్.రాజ్ కుమార్, ఎన్.సత్తిబాబు, ఏ.సౌజన్య, పి.శ్రీధర్, టి.విజిత్ తదితరులు పాల్గొన్నారు.

దసరాకు ప్రత్యేక రైళ్లు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: దసరా పండగ ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే కొన్ని ప్రత్యేక రైలు ఏర్పాటు చేసింది. 08585 విశాఖపట్నం కర్నూలు సిటీ స్పెషల్ ట్రైన్ ను ఈనెల 24వ తేదీ మంగళవారం సాయంత్రం 5.35 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరనుంది. మరుసటి రోజు కర్నూల్ సిటీలో మధ్యాహ్నం 1. 25 గంటలకు చేరుకోనుంది. ఈనెల 25వ తేదీ నుండి మధ్యాహ్నం 3.30 గంటలకు కర్నూలు సిటీ నుండి 08586 ప్రత్యేక రైలు బయలుదేరనుంది. నవంబర్ 14 వరకు ఈ స్పెషల్ రైలు నడపనున్నారు. 07645 సికింద్రాబాద్ - సంత్రగచి మధ్య ప్రత్యేక రైళ్లను ఈ నెల 20 తేదీ నుండి నడపనున్నారు. 07165 హైదరాబాద్ - కటక్‌ల మధ్య ఈనెల 24 నుండి ప్రారంభం కానుంది.

బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండలంలో కొత్తపెంట గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఉదయం సీడ్ ఆర్గనైజేషన్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీడ్ స్వచ్ఛంద సేవా కోఆర్డినేటర్ ఉషారాణి మాట్లాడుతూ ఆడపిల్లలను తల్లిదండ్రులు బరువుగా భావించవద్దని వారిని తమ బాధ్యతగా స్వీకరించి వారికి బంగారు భవిష్యత్తు అందించాలన్నారు. ఆడ పిల్లలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని, బాల్య వివాహాలు వంటి దురాచారాలు సమాజంను పారద్రోలేలా మనం అంతా పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళ పోలీస్ భవానీ, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ కె.అరుణ, ఆశా కార్యకర్త ఎం.పార్వతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు వెంకటరత్నం, నారాయణమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన పాయకరావుపేట పట్టణానికి చెందిన జగతా శ్రీనివాస్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. మాడుగుల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వడాల కొండలరావు, మైలపల్లి ఏసురాజు, ఎం.భాస్కర్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

జిల్లాలో రూ.13.33 కోట్లు జగనన్న చేదోడు

– కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: పేదలకు అండగా ప్రభుత్వం పనిచేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. గురువారం ఉదయం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు బహిరంగ సభ నుంచి వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. విశాఖ జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన జగనన్న చేదోడు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పథకాలు అందిస్తోందని, వీటి వల్ల చాలా మందికి ప్రయోజనం కలుగుతోందన్నారు. జగనన్న చేదోడు పథకం క్రింద జిల్లాలో 5,942 మంది రజక లబ్ధిదారులు, 1,521 మంది నాయి బ్రాహ్మణులు, 5,862 మంది దర్జీ లబ్ధిదారులకు మొత్తం రూ. 13.33 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, నెడ్క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ, నాయి బ్రాహ్మణుల కార్పొరేషన్ డైరెక్టర్ వి.నూకరాజు, బిసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ప్రసాద్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మన ప్రభుత్వందే అధికారం

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర – ఆనందపురం: రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స పేర్కొన్నారు. గురువారం పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. సంక్షేమాలు అమలుతీరు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఏకమైన వైసీపీ ఫ్యాను గాలి ముందు నిలవలేదు అన్నారు. గుంపులుగా వచ్చిన జగన్‌ని ఎదిరించలేరు అన్నారు. కార్యకర్తలు వాలంటీర్లు మరింత ఉత్సాహంతో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఇంచార్జ్ బాలరాజు, శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, నందీష్ , కోలా గురువులు, భీమిలి ఎంపీపీ వాసురాజు,భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, నాయకులు బంటుబిల్లి మణిశంకర్ నాయుడు కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, గండ్రెడ్డి శ్రీను, బిఆర్బి నాయుడు, లంక రాంబాబు, సిహెచ్ పాత్రుడు, చెన్నా రామారావు వెంకటేష్, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలపై టీడీపీ కాగడాల ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యం వేలుతుంది అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ఖండిస్తూ గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర కాగడాలతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. నారా భువనేశ్వరి వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించడానికి వెళ్తుంటే అడ్డుకోవడం దారుణం అని అన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు అని అశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర నాయకులు పుచ్చా విజయకుమార్, బొండా జగన్, జీవిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు గందం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, బల్ల శ్రీనివాసరావు, పీవీ నరసింహ, జిల్లా తెలుగుదేశం నాయకులు భోగి రమణ, తోటరత్నం, అక్కిరెడ్డి జగదీష్, నక్కా కనకరాజు, పొడుగు కుమార్, కోనేటి సురేష్, నడి గట్ల శంకర్రావు, ఉరుకూటి డేవిడ్, కోట నరేష్, తమ్మిన విజ యకుమార్, గనగళ్ళ సత్య, మొల్లెటి కుమార్ స్వామి, అనసూరి మ ధు, దాసాన సత్యనారాయణ, ఒమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు, స్థానికేతరులకు మధ్యే వచ్చే ఎన్నికలు

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: చంద్రబాబు జైల్లో ఉన్నాడన్న బాధ ఆయన కుటుంబ సభ్యులలో ఎక్కడా కనిపించడం లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ లోకేష్ విహార యాత్రలో ఉన్నాడని, బాలయ్య సినిమా రిలీజ్ సందడిలో లో ఉన్నాడని, చంద్రబాబు భార్య, కోడలు బిజినెస్ లో బిజీగా ఉన్నారని అన్నారు. విధిలేని పరిస్థితుల్లో అక్కడక్కడ పార్టీ కార్యకర్తలు బయటికి వచ్చి మొక్కుబడిగా ఆందోళన చేసి వెళ్ళిపోతున్నారని ఆయన విమర్శించారు. ముసలాయన దసరా పండుగను ఈసారి రాజమండ్రిలో చేసుకుంటున్నారని మంత్రి అమర్నాథ్ అంటూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో చంద్రబాబు ఒక్క పండుగనైనా ఆంధ్రప్రదేశ్లో చేసుకున్నాడా? కనీసం ఈసారైనా దసరా పండుగను ఆయన మన రాష్ట్రంలో చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికలు స్థానికులకు స్థానికేతరులకు మధ్య జరగనున్నాయని, జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తధ్యమని మంత్రి అమర్నాథ్ నొక్కి వక్కాణించారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు ఎన్ని యాత్రలు చేసినా టిడిపికి అధికారం దక్కదని మంత్రి అమర్నాథ్ అన్నారు. వందల కోట్ల రూపాయలు కాజేసి దొరికిపోయిన చంద్రబాబు శిక్ష అనుభవించక తప్పదని ఆయన అన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లే ముందు 66 కేజీల బరువు ఉన్నారని ఇప్పుడు 67 కేజీలకు పెరిగారని, అందువల్ల ఆయనను ఇంట్లో కన్నా జైల్లోనే బాగా చూసుకుంటున్నారని అమర్నాథ్ స్పష్టం చేశారు. చంద్రబాబు తప్పు చేశాడు కాబట్టీ శిక్ష అనుభవించక తప్పదని అమర్నాథ్ చెబుతూ, 70 ఏళ్ల వయసున్న చంద్రబాబును అరెస్టు చేయడాన్ని కొంతమంది విమర్శించడం విడ్డూరంగా ఉందని, ఆ వయసులో ఉన్నాయన ఆర్థిక నేరాలకు పాల్పడడం సరైనదేనా? అని ప్రశ్నించారు. చేసిన తప్పును విచారించి న్యాయస్థానాలు తగిన తీర్పును ప్రకటిస్తాయని అమర్నాథ్ చెప్పారు. చంద్రబాబు అరెస్టు విషయంలో రాజకీయాలకు తావు లేదని మంత్రి అమర్నాథ్ పునరుద్ఘాటించారు.

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: ఐదు సంవత్సరాల బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. నిందితుడికి 5 సంవత్సరల జైల్ శిక్ష, రూ. 2,000/- జరిమానా, బాధితురాలికి 50,000 నష్ట పరిహారం న్యాయస్థానం విధించింది. బాధితులకు నాయ్యం జరిగే లాగా దిశ చట్టం స్పీడ్ ట్రయల్ కి ఉపయోగ పడిందని స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ తెలిపారు. విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది విచారణ ముగిసిన తర్వాత ముద్దాయి కిసాన్ రాజాకు 05 సంవత్సరల జైల్ శిక్ష, 2,000/- జరిమానా, బాధితురాలికి 50,000 నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇవ్వడం జరిగింది. మల్కాపురంలో ఉంటున్న బాలిక తండ్రి పిర్యాదు ప్రకారం తమ ఇద్దరు పిల్లలు తరచూ తన పొరుగు ఇంట్లో ఉండే ముద్దాయి కిసాన్ రాజా పిల్లలతో ఆడుకుంటూ ఉండేవారు. ఒకరోజు ఇంట్లో తన కూతురు లేకపోవడం గుర్తించి తన భార్యను అడుగగా, ఆమె పక్క ఇంట్లో ఉండే పిల్లలతో ఆడుకోవడానికి వెళ్ళారు అని చెప్పడంతో, వారి ఇంటికి వెళ్ళి చూడగా, ముద్దాయి కిసాన్ రాజా మంచం మీద తన కూతురిపై పడుకొని అసభ్యంగా ప్రవర్తించడం గమనించి, వెంటనే చుట్టుప్రక్కల వారికి సమాచారం ఇవ్వడంతో ముద్దాయి బాలిక తండ్రితో వాగ్వాదానికి దిగి ఇద్దరు కొట్టుకున్నారు. అనంతరం మల్కాపురం పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో గౌరవ కోర్టు సంచలన తీర్పు విధించడంతో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ ని, కేసు ట్రయిల్ జరడంలో పురోగతి చూపించిన నగర పోలీసు అధికారులను, కోర్టు కానిస్టేబుల్ 2920 ఆర్. పైడితల్లి నీ నగర పోలీసు కమిషనర్ డా.ఏ. రవి శంకర్, అభినందించడం జరిగింది , కోర్టు ట్రైల్స్ నందు విశేష సేవలు అందించినందుకు గాను అభినంధించి, డి.జి.పి అదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్ కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికారులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసులు మోనటరింగ్ చేసే విధముగా అదేశాలు ఇచ్చామనీ ,కేసుల విషయం లో క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్పెక్టర్ల తో మాట్లాడుతూ ఉండాలని, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ పై నిరంతరం దృష్టి పెట్టాలని తెలిపారు, ప్రతీ నెలా కన్విక్షన్ వదుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

విశాఖ పోర్టు పలు ఒప్పందాలు..

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: ముంబైలో జరుగుతున్న గ్లోబల్ మేరీ టైం ఇండియా సమ్మిట్ 2023లో విశాఖపట్నం పోర్టు అధారిటీ పలు ప్రఖ్యాత సంస్థలతో పరస్పర అంగీకార పత్రాల పైన సంతకాలు చేసింది. మూడు రోజులపాటు జరిగిన ఈ సమ్మిట్ గురువారంతో ముగిసింది. 17వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా సమ్మిట్ ను ప్రారంభించారు. సమ్మిట్ లో విశాఖపట్నం పోర్టు ఏర్పాటు చేసిన స్టాల్ అందరినీ అమితంగా ఆకట్టుకుంది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన దాదాపుగా 5వేలకు పైగా ప్రతినిధులు విశాఖ పోర్టు ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. పలు ప్రఖ్యాత సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు సైతం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర పోర్టు నౌకాయాన జల రవాణా శాఖ మంత్రి శరబానంద సోనాల్ సహాయ మంత్రులు శ్రీపాద యశోనాయక్, శాంతను ఠాకూర్, సెక్రటరీ షిప్పింగ్ టికే. రామచంద్రన్ స్టాల్‌ను సందర్శించారు. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి విశాఖపట్నం పోర్టు సమితిలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరవున ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. విశాఖపట్నం పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం . అంగముత్తు , డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే లు వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి పరస్పర అంగీకార పత్రాలను మార్చుకున్నారు. సమ్మిట్ లో భాగంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఏపీ మ్యారీ టైం బోర్డులు స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ మీడియాకు వివరించారు.

కేజె.పురం, ఎంకె.వల్లాపురంలో వరి క్షేత్ర సందర్శన

విశాలాంధ్ర – వి.మాడుగుల: మాడుగుల మండలం కేజె.పురం, ఎంకె.వల్లాపురం గ్రామాలలో గురువారం వరి క్షేత్ర సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కేజె.పురం గ్రామంలో వరికి అగ్గి తెగులు సోకినట్లు గుర్తించారు. ఈ పరిస్థితులలో రైతులు నత్రజని ఎరువులు వాడకాన్ని పూర్తిగా ఆపాలని, ఈ తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ పొడి మందును 120 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారీ చేయాలని, గట్లపై ఉన్న గడ్డిని పూర్తిగా తొలగించాలని సూచించారు. అలాగే ఎంకె.వల్లాపురం గ్రామంలో వరిని ఆకుముడత పురుగు, అక్కడక్కడ సుడిదోమ, బాక్టీరియా ఎండు తెగులు ఆశించిందని, వీటి నివారణకు ఒక ఎకరానికి 300 గ్రాముల ఎసి ఫేట్ పొడి మందును, 250 గ్రాములు సాఫ్ పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు టి.శ్రీదేవి, మాడుగుల మండల వ్యవసాయాధికారి ఎం.వాసుదేవరావు, ఆర్‌బికె సిబ్బంది ఎస్.శ్రావణి, ఎన్.రాజేశ్వరి, ఎంపిఇఒ పి.జగ్గారావు, ఎఇఒ డి.సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

డీఎస్సీ ప్రకటన ఎన్నికల కోసమేనా

విశాలాంధ్ర – భీమిలి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిరుద్యోగులకు కుచ్చుటోపీ వేయుటకు జగన్ రెడ్డి సర్కార్ సిద్ధపడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. నాలుగున్నరేళ్లు మౌనంగా ఉండి, రాష్ట్రంలో టీచర్ పోస్టులు ఖాళీలు లేవని అబద్దపు ప్రకటన చేసి ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీఎస్సీ అంటూ కొత్త నాటకం ఆడుతున్నారని గంటా నూకరాజు అన్నారు. జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో రాష్ట్రంలో 23 వేల పోస్టులు ఖాళీలు ఉన్నాయని, వైసిపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ తీస్తామని చెప్పి ఇన్నాళ్లు ఎందుకు మౌనం వహించారని గంటా నూకరాజు ప్రశ్నించారు. విద్యా శాఖ మంత్రిగా ఆదిమూలపు సురేష్ ఉండేటప్పుడు డీఎస్సీ ఊసేలేదని, ఆ బాధ్యతలు బొత్స సత్యనారాయణ తీసుకున్న తరువాత ఇదిగో డీఎస్సీ అదిగో డీఎస్సీ అంటూ రెండేళ్లుగా నిరుద్యోగులతో ఆడుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత లేదని కేవలం 717 పోస్టులు మాత్రమే ఖాళీలు ఉన్నాయని శాసనమండలి సాక్షిగా చెప్పిన మంత్రి రోజుకో మాట మారుస్తూ ఇప్పుడు రాష్ట్రంలో 18,520 టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని ప్రకటన చేయడం వెనుక అంతరార్థం ఏమిటని అడిగారు. రెండు మూడు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది అనగా ఇప్పుడు డీఎస్సీ తీస్తే ఎప్పుడు ప్రక్రియ మొదలు పెడతారు, ఎప్పుడు పోస్టులు భర్తీ చేస్తారని నిలదీశారు. ఉద్యోగ ప్రకటన ఇస్తారు కోర్టులో కేసులు వేసి వాటిని మీరే నిలుపుదల చేస్తారని అన్నారు. అనింద ప్రతిపక్ష పార్టీలపై వేస్తారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 2014లో 9061పోస్టులు భర్తీ చేశారని, 2018 లో 7729 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ నియామకం చేపట్టారని అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో డీఎస్సీ ఊసేలేదని, కానీ ఎన్నికలు వేల విద్యా శాఖమంత్రి బొత్స మాత్రం అదిరిపోయే ప్రకటనలతో నిరుద్యోగులను బెంబేలెత్తిస్తున్నారని అన్నారు. వెయ్యి పోస్టులు ప్రకటన కూడా మెగా డీఎస్సీ అనివిద్యా శాఖమంత్రి కొత్త భాష్యం చెబుతున్నారని గంటా నూకరాజు వ్యంగ్యంగా అన్నారు. అబద్ధపు మాటలు, ప్రకటనలతో ఇంకా ఎన్నాళ్ళు ప్రజలను, నిరుద్యోగులను మోసం చేస్తారని అన్నారు.

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ర్యాలీ

విశాలాంధ్ర – మల్కాపురం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతూ గురువారం పారిశ్రామిక ప్రాంతం పరిధి 58 వ వార్డు అన్నపూర్ణ నగర్, మొదలుకొని ఉప్పర కాలనీ ,అజంతా కాలనీ, మీదుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిపశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు భరత్, టిడిపి నాయకులు కోరాడ శ్రీనివాసరావు, పోల్ రెడ్డి, నక్క లక్ష్మణరావు అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సెలవు వేతనాన్ని చెల్లించాలి

విశాలాంధ్ర – మల్కాపురం : 2022- 23 సంవత్సరం గాను రావలసిన సెలవు వేతనాన్ని 2024 జనవరి పండుగలోగా చెల్లించాలని షిప్ యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు యాజమాన్యాన్ని కోరారు. గురువారం స్థానిక మల్కాపురం సిపిఐ గ్రామ మండల లో చెప్పాడు యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి బగ్గం సత్యానందరావు అధ్యక్షత వహించగా సమావేశంలో మాట్లాడిన సభ్యులు నో 1700 షిప్ ఆర్డర్ రప్పించిన కండోర్ హేమంత్ కత్రి ఓ ప్రత్యేక అభినందనలు తెలిపిన సభ్యులు అనంతరం 2021 22 గాను చెల్లించవలసిన సెలవు వేతనాన్ని అక్టోబర్లో హలో చెల్లించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తమకు 2022- 23 గాను వేతనాలను జనవరి 2024 పండక్కు చెల్లించే విధంగా సహకారం అందించాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జీవిస్ ఆనంద కుమార్, బివిఎస్ పాత్ర, ఎన్ వి రమణ, నూకరాజు, గోవిందరావు, బాబురావు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అబ్జల్యూట్ గ్లాస్‌వేర్

విశాలాంధ్ర – విశాఖపట్నం: ప్రపంచపు 10 మ్యూజిక్ ఫెస్టివల్ ఆసియా ప్రీమియర్ ఈ డీ ఎం ఫెస్టివల్‌గా ప్రసిద్ధి చెందిన సన్‌బర్న్‌తో తన మూడేళ్ల అనుబంధానికి కొనసాగింపుగా, దేశంలోని యువతకు సంతోషకరమైన అనుభవాలు అందించడం కోసం అబ్జల్యూట్ గ్లాస్‌వేర్ మరోసారి సంసిద్ధమైంది. ఆరు మంది గ్లోబల్ ఆర్టిస్టులు ప్రపంచ ప్రసిద్ధ డిజెలతో 10కి పైగా నగరాల్లో నిర్వహించనున్న 24 ప్రదర్శనలతో పాటుగా గోవాలో ఈ ఏడాది డిసెంబర్ 28 నుండి 31 వరకు జరిగే ప్రపంచ-ప్రసిద్ధ సంగీత ఉత్సవానికి సహ-సమర్పక భాగస్వామిగా అబ్జల్యూట్ గ్లాస్‌వేర్ స్ఫూర్తి నింపనుందని పెర్నోడ్ రికార్డ్ ఇండియాలో ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌కి మార్కెటింగ్ హెడ్‌గా ఉన్న పుల్కిత్ మోడీ చెప్పారు. భారతదేశంలోని నైట్ లైఫ్ భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఈ బ్రాండ్ లక్ష్యంగా పెట్టుకుందని, ఈ నెల ప్రారంభంలో బెంగళూరులో ప్రారంభించిన సన్‌బర్న్ అరేనాస్ అనేది లక్ష్యం అన్నారు.

నేవల్ ఎయిర్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ సిస్టమ్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: అరక్కోణం రాజాలిలో నేవల్ ఎయిర్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ సిస్టమ్‌ను వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ప్రారంభించారు. దేశీయంగా రూపొందించిన మరియు అభివృద్ధి చేసిన అత్యాధునిక నావల్ ఎయిర్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ సిస్టమ్ ప్రాజెక్ట్‌ను అరక్కోణంలోని రాజాలిలో 17న ప్రారంభించారు. క్విక్ రియాక్షన్ టీమ్ ద్వారా చొరబాటు గుర్తింపు మరియు తటస్థీకరణ చర్యల ప్రదర్శన నిర్వహించబడింది. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌చే అభివృద్ధి చేయబడి ప్రారంభించబడిన బహుళ-లేయర్డ్ ఏరియా సెక్యూరిటీ సిస్టమ్. స్వదేశీంగా అభివృద్ధి చేయబడిన, మేక్-ఇన్-ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో అనుసంధానించబడిన వినూత్న పరిష్కారాలు, తయారీ వైపు భారత నౌకాదళం దృష్టిని హైలైట్ చేస్తుంది.



సాంసంగ్ ఏ సిరీస్ నుంచి గెలాక్సీ ఏటీ 5ని ఆవిష్కరణ

విశాలాంధ్ర – విశాఖ సిటీ: భారతదేశపు అతి పెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ సాంసంగ్ గెలాక్సీ ఏవో 5 ఎస్ ఆవిష్కరణ గురించి నేడు ప్రకటించింది. శామ్ సంగ్ యొక్క ప్రసిద్ధి చెందిన గెలాక్సీ ఏ సిరీస్ ఈ సరికొత్త చేరిక ప్రభావితం చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. 6.7" ఫుల్ హెచ్ డీ ప్లస్ డిస్ ప్లే, 50 ఎం పీ మెయిన్ కెమేరాతో గొప్ప ఫోటోగ్రఫీ సామర్థ్యాలు మరియు లీనమయ్యే వ్యూయింగ్ అనుభవంతో వినియోగదారులకు కేటాయించాలని లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. గెలాక్సీ ఏ సీరీస్ తో, అర్థవంతమైన టెక్నాలజీ మరింత అందుబాటులో ఉండేలా చేయడమే మా మిషన్ ఉద్దేశం అన్నారు. కొత్త గాలక్సీ ఏ05లు స్టైల్ పనితీరుకు సరైన మిశ్రమం. స్నాప్ డ్రాగన్ ప్రాసెసర్ మరియు భారీ 5000 ఎం ఏ హెచ్ బ్యాటరీ ద్వారా మద్దతు చేయబడిన, గెలాక్సీ ఏఓ ఫైవ్ ఎస్ సాంసంగ్ ఫైనాన్స్ ప్లస్ ద్వారా సులభంగా సాంసంగ్ ఆవిష్కరణలను అన్వేషించడానికి జెన్ ఎం జెడ్ వినియోగదారులకు వీలు కల్పిస్తుంది" అని సాంసంగ్ ఇండియా బిజినెస్ విభాగ జనరల్ మేనేజర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర – గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం లో స్థానిక స్టేట్ బ్యాంక్ దగ్గర 6వ సంవత్సరం కూడా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకు ఒక రూపంలో అలంకరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 4000 మందికి అన్న సమారాధనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే చుట్టుపక్కల గ్రామాలలో లేనివిధంగా ప్రతి సంవత్సరం భవానీలు అగ్నిగుండం తొక్కే కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో ఎంతో భద్రతతో నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో అమ్మవారి శక్తి పీఠాలు 18 కనుక వచ్చిన భక్తులకు 18 రకాల అమ్మవారి ప్రతిభ కలిగిన వెండి కాయిన్స్ లక్కీ డ్రాగ తీయడం జరిగిందని వచ్చే బుధవారం అమ్మవారి నిమజ్జనా కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆలయ కమిటీ తెలపడం జరిగినది.

రుపే క్రెడిట్ కార్డ్‌పై ఈఎంఐలను తీసుకొచ్చిన అమెజాన్ పే

విశాలాంధ్ర – విశాఖ సిటీ: పండగ సంబరాలు పూర్తిగా ఊపందు కోవడంతో అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 గణనీయమైన ఆరంభం చేయడంతో, ఆన్ లైన్ షాపింగ్ కస్టమర్స్ కు సౌకర్యవంతంగా చవకగా చేయడానికి అమేజాన్ పే 'రుపే క్రెడిట్ కార్డ్స్ పై ఈఎంఐ' ని పరిచయం చేసిందని అమేజాన్ పే ఇండియా క్రెడిట్ లెండింగ్ డైరెక్టర్ మయాంక్ జైన్ తెలిపారు. రుపే క్రెడిట్ కార్డ్స్ పై ఈఎంఐ ఎనిమిది ప్రముఖంగా జారీ చేసే బ్యాంక్స్ పై వర్తిస్తుందన్నారు. రుపే క్రెడిట్ కార్డ్స్ పై ఈఎంఐతో కస్టమర్స్ పండగ సమయంలో షాపింగ్ ను మరింత చవకగా సరళంగా చేయవచ్చునన్నారు. అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ యొక్క మొదటి 48 గంటల సమయంలో, ఈఎంఐలు ఇన్ స్టాల్మెంట్స్ పై 4 షాపింగ్ ఆర్డర్స్ లో 1తోటీ నో కాస్ట్ ఈఎంఐలు పై 4 ఈఎంఐ ఆర్డర్స్ లో లభ్యమయ్యా యన్నారు.

పాపికొండల రూరల్ మార్ట్ సందర్శన

విశాలాంధ్ర – వి. ఆర్. పురం: మండలంలోని రేఖపల్లి నందు గల పాపికొండల రైతు ఉత్పత్తిదారుల సంఘం వారు నిర్వహిస్తున్న రూరల్ ఆర్గానిక్ మార్ట్‌ను వై.ఎస్. నాయుడు, ఏ.జి.ఎం. నాబార్డు వారు సందర్శించి షాపు నందు ఉత్పత్తుల అమ్మకాలను సభ్యులను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా మొబైల్ వెహికల్ ఉన్నట్లయితే ఈ ఆర్గానిక్ ఉత్పత్తులను వారాంతపు సంతలు, పర్యాటక ప్రాంతాల్లో దీనిని ఉంచిన టూరిస్టులకు మరియు ప్రజలలోకి వెళ్లడము వలన అమ్మకాలు ఎక్కువ జరుగుతాయని ఏ.ఎస్.డి.ఎస్, డైరెక్టర్ వి . గాంధీ బాబు, రూరల్ మార్టు సభ్యులు ఏ.జి.ఎం కి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, కోఆర్డినేటర్ టి.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం రూరల్ మార్ట్ సభ్యులు పాల్గొన్నారు.